RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 05 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 161



2 లో

## కలెక్టర్ అన్సారియా ను కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల

# రాష్ట్ర వ్యాప్తంగా 2,50,000 వేల దొంగ పెన్షన్లు

- విచారణ కి ఆదేశించిన సిఎం చంద్రబాబు



అగ్ని న్యూస్, అమరావతి:

రాష్ట్రంలో 2,50,000 దొంగ ఫెన్షన్లు ఉన్నట్లు అనధికారికంగా తెలుస్తోంది. వీటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. వీటిపై విచారణ జరపాలని సిఎం ఆదేశించినట్లు సమాచారం. ఆధార్ లో వయస్సు మార్చుకొని, వికలాంగుడు కాకపోయినా వికలాంగుల పెన్షన్ తీసుకోవడం, ఒంటరి మహిళ కాకపోయినా పెన్షన్, వితంతు పెన్షన్ అక్రమంగా పొందటం వంటి ఉదంతాలు అనేకం ఉన్నాయి. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు కూడా పెన్షన్లు పొందుతూ అర్హులైన వారికి పెన్షన్ ఆపి అడ్డగోలుగా దోచేస్తున్నారని తెలుస్తోంది. బాధ్యులైన అధికారులు ఇప్పటికైన చర్యలు తీసుకోకపోతే బారీగా మండలస్థాయి అధికారులను సస్పెండ్ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పెన్షన్ల అవకతవకల మీద ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్ గా ఉన్నారని త్వరలోనే బోగస్ ఫించన్ దారులకు షాక్ తప్పదని సమాచారం.

# డాక్టర్ మన్నె రవీంద్ర నూతన హాస్పిటల్ ను సందర్శించిన గుంటక



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: ఎర్రగొండపాలెం పట్టణంలో సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ మన్నె రవీంద్ర ఏర్పాటు చేసిన నూతన హాస్పిటల్ ను ఆయన ఆహ్వానం మేరకు మార్కాపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ మన్నె రవీంద్రను గుంటక సుబ్బారెడ్డి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. మన్నె రవీంద్ర మాట్లాడుతూ త్వరలో మార్కాపురంలో కూడా నూతన హాస్పిటల్ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రైల్వే బోర్డు మెంబర్ ముమ్మడి నరసింహారెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డి,మద్దాల కృష్ణ,శీలం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి రంగా 77 వ జయంతి వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు కందుల రామిరెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం: స్వర్గీయ వంగవీటి రంగా సేవలు చిరస్మరనీయం అని టీడీపీ నాయకులు, ఎమ్మెల్యే సోదరుడు కందుల రామిరెడ్డి అన్నారు. మార్కాపురం ప్రెస్ క్లబ్ ఆవరణలో గురువారం వంగవీటి రంగ 77వ జయంతి వేడుకలు ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆటో రిక్షా, తోపుడు బండ్ల కార్మికులకు, బడుగు, బలహిన వర్గాల అభ్యున్నతికి తోడ్పడిన వ్యక్తి రంగా అని , ఆయన సేవలు మరిచిపొలేనివని, బడుగులకు సేవలు చేయడంలో రంగా ఆదర్శనీయమని కందుల రామిరెడ్డి అన్నారు. బీజేపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో బలమైన కాపు సామాజిక వర్గానికి ప్రతినిధిగా విజయవాడ కేంద్రంగా రాజకీయం చేసిన వంగవీటి రంగా కు ఇప్పటికీ కూడా జన హృదయాల్లో చెరగని ముద్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన,బిజెపి నాయకులు పత్తి వెంగన్న,నాగిశెట్టి,మర్రి కొండలు తిరుమలశెట్టి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంభంలో రోడ్డు ప్రమాదం - వ్యక్తి మృతి

- సబ్ కలెక్టర్ పరిశీలన



అగ్ని న్యూస్, కంభం: కంభం పట్టణము లోని అనంతపురం అమరావతి జాతీయ రహదారి పై గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. మార్కాపురం వైపుగా ద్విచక్ర వాహనం పై వెళ్తున్న ఓ ఇద్దరు వాహనదారులకు ఎదురుగా వస్తున్న ఓ కారు రాంగ్ డైరెక్షన్ లో వచ్చి ఢీకొనగా ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మరో వ్యక్తికి స్వల్ప గాయాలు కాగా,

2 లో

## కలెక్టర్ అన్సారియా ను కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,ఒంగోలు: ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ తమీమ్ అన్సారియా ని గిద్ద లూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే ముత్తుముల, కలెక్టర్ అన్సారియా దృష్టి కి తీసుకువచ్చారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

## కంభంలో రోడ్డు ప్రమాదం - వ్యక్తి మృతి

మొదటి పేజి తరువాయి

కారులో ఉన్న వారికి ఎయిర్ బెలూన్స్ తెరుచుకొని ప్రాణాపాయం తప్పింది. ఇదే సమయంలో అటుగా వెళ్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా వెంటనే కారు దిగి,అక్కడి పరిస్థితిని గమనించి క్షతగాత్రులను ఆసుపత్రికి అంబులెన్స్ లో పంపించారు. కాగా మృతుడు కందులాపురం గ్రామానికి చెందిన వ్యక్తి గా పోలీసులు గుర్తించారు.

## బీసీ హాస్టల్ సొంత భవనాలను ఏర్పాటు చేయాలి



అగ్ని న్యూస్,మార్కాపురం: డివిజన్ కేంద్రంగా బీసీ విద్యార్థుల కోసం బీసీ హాస్టల్ సొంత భవనాలను ఏర్పాటు చేయాలని, పి వి కృష్ణారావు డిమాండ్ చేశారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో బీసీ విద్యార్థులు చదువు కొనసాగాలంటే బీసీ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేయాలని, మార్కాపురం పట్టణంలో రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్ల విస్తరణ చేపట్టాలని, మార్కాపురం మండల పరిధిలోని గ్రామాలలో త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పి వి కృష్ణారావు, తహసిల్దార్ ను కలసి వివరించారు.




# ఊరూరా మీసేవ....!

- మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరు
- ఆపరేటర్లు గా ఇంటర్ చదివిన సభ్యురాళ్ల ఎంపిక
- ఒక్కో కేంద్రానికి రూ.2.50 లక్షల రుణం

అగ్ని న్యూస్,అమరావతి: ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు కు చెందిన వందలాది సేవలందిస్తున్న మీ సేవ కేంద్రాలను ఊరూరా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా శక్తి పథకం కింద రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వీటినిమంజూరు చేయనుంది. కేంద్రాల ఏర్పాటుకు ముందుకొచ్చే సంఘాలను ఎంపిక చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను తాజాగా ఆదేశించింది. ఆగస్ట్ 15 నాటికి వీటిని ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4,525 మీసేవ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో మూడు వేల వరకు నగర, పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు ఉండగా వేయిన్నర వరకే గ్రామాల్లో ఉన్నాయి.ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ సేవలు, దరఖాస్తులు, చెల్లింపులు సహా 150కి పైగా ప్రభుత్వ, 600కు పైగా ప్రైవేటు కార్యకలాపాల కోసం గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలు, నగరాల్లోని కేంద్రాల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళా శక్తి పథకం కింద మీసేవ కేంద్రాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది.

### గ్రామైఖ్య సంఘాల పేరిట..

గ్రామైఖ్య సంఘాల(విలేజ్ ఆర్గనైజేషన్) పేరిట మహిళా శక్తి మీసేవ కేంద్రాలను (ఎమ్మెస్ ఎమ్మెస్సీ) రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది. కేంద్రం ఏర్పాటుకు రూ. 2.50లక్షల రుణాన్ని స్త్రీ నిధి ద్వారా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంజూరు చేస్తుంది.వీటితో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో పేరొందిన కంపెనీల నుంచి కంప్యూటర్లు, ప్రింటర్లు, జీపీఎస్, బయోమెట్రిక్ పరికరాలు, కెమెరా, ఇంటర్నెట్ కనెక్షన్ కొనుగోలు చేయాలి. కేంద్రాలు ప్రారంభమైన తర్వాత ఆయా సంఘాలు రుణాన్ని నెలనెలా తిరిగి చెల్లించాలి. స్త్రీ నిధి, స్థానికంగా ఉన్న గ్రామ పంచాయతీ, ప్రభుత్వ పాఠశాల, రైతు వేదిక, అంగన్వాడీ కేంద్ర భవనాలు లేదా ఇతర ప్రభుత్వ భవనాలు, వాటి ప్రాంగణాల్లో మీసేవ కేంద్రానికి10 అడుగుల పొడవు, పది అడుగుల వెడల్పుతో వసతి కల్పిస్తారు. ఆయా సంఘాల్లో ఇంటర్ ఉత్తీర్ణులైన సభ్యురాళ్లను మీ సేవ ఆపరేటర్లుగా ఎంపిక చేస్తారు. కేంద్రం నిర్వహణ, సేవలపై మీ సేవ సంస్థ ద్వారా శిక్షణ ఇస్తారు. అనంతరం ఆయా మహిళా సంఘాలతో మీసేవ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంటుంది.

# ఏపీలో త్వరలో టన్ను ఇసుక రూ.88



అగ్ని న్యూస్,అమరావతి: ఆంధ్ర ప్రదేశ్ లో ఉచిత ఇసుక విధానంపై అధికారులు మార్గదర్శకాలు సిద్ధం చేశారు. గతంలో టన్ను రూ.475 చొప్పున విక్రయించారు. కాంట్రాక్టర్, రవాణా ఖర్చు ?100 తీసేయగా మిగిలిన ?375 ప్రభుత్వానికి చేరేది. ఇకపై ఆ మొత్తం కాకుండా రూ.88 వినియోగ□దారుల నుంచి వసూలు చేస్తారు. ఆ డబ్బునూ స్థానిక సంస్థలకే కేటాయిస్తారు. 88 రూ,లతోపాటు స్టాక్ పాయింట్లో లోడింగ్ ఖర్చు, రవాణా వ్యయాన్ని (దాదాపు ?100) కలెక్టర్లు ఖరారు చేస్తారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహెూజ్వల శక్తి అల్లూరి





అగ్ని న్యూస్,పెద్దారవీడు : మండలంలోని గొబ్బూరులో గల ఎస్ ఎస్ వ్యవసాయ, ఉద్యాన కళాశాల యందు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, విప్లవ వీరుడు మన్నెం దొర అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డాక్టర్ ఆర్ వి ఎస్ కే రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహెూజ్వల శక్తి ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్రం ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి ,దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని కొనియాడారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులైన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యం అనే మహాశక్తిని ఢీకొన్నాడని ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## రంగా సేవలు చిరస్మరనీయం

- కందుల విఘ్నేష్ రెడ్డి



అగ్ని న్యూస్,పొదిలి: గుద్దేటివారి వీధి లో వంగవీటి రంగ 77వ జయంతి వేడుకలు కూటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి రంగా సేవలు మరిచి పోలేనివని బడుగులకు సేవలు చేయడంలో రంగా ఆదర్శనీయమని విఘ్నేష్ రెడ్డి అన్నారు.అనంతరం రంగా చిత్రపటానికి పాలాభిషకం నిర్వహించి,కేక్ కట్ చేసి మహిళాలకు,యువకులకు పంచిపెట్టారు.టిడిపి నాయకులు కందుల విఘ్నేష్ రెడ్డి ని శాలువాతో సన్మనించారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.




## విద్యా సంస్థల బంద్ విజయవంతం

అగ్ని న్యూస్,మార్కాపురం: దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయని,దేశానికి డాక్టర్లను అందించే నీట్ పరీక్ష పేపరు అమ్మకం కొనుగోలు జరగడం దుర్మార్గమైన విషయమని, ఇవన్నీ బిజెపి పాలిత ప్రాంతాల్లోనే జరగగా దీనిపై దేశ ప్రధాని కనీసం స్పందించకపోవడం సరైంది కాదనీ ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు కె.విజయ్, పిడీఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎం.రాజు లు తెలిపారు.ఈ ఘటనను ఖండిస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థులు కదం తొక్కి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ, సుప్రీంకోర్టు హైకోర్టు లో కేసులు వేశారు.అయినా ప్రభుత్వం నుండి సరైన స్పందన రాకపోవడంతో జూలై 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది.బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పోస్టర్లు, విడుదల చేసి, అన్ని విద్యాసంస్థలకు బంద్ నోటీసు అందజేసి వివిధ సంస్థల సంఘ నాయకులతో చర్చలు జరిపి విశాలమైన మద్దతును కూడగట్టి ఈ బంద్ నిర్వహించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల్లో అవకతలు జరిగితే సహించేది లేదంటు జరిగిన ఈ బందులో పాల్గొన్న విద్యార్థులకు,సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు అభినందనలు తెలియజేసారు.దేశవ్యాప్తంగా చేసిన బంద్ కు ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో ఈ పోరాటాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ బంద్ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ పట్టణ అధ్యక్షులు రాజేష్. పట్టణ నాయకులు అజయ్,రాము, శ్రీను నాగూర్, పి డి ఎస్ యు మండల కన్వీనర్ పి.కోటేశ్వరరావు, నాయకులు జైపాల్, యం.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అదనపు వీల్ చైర్స్ సౌకర్యం కల్పించాలి




అగ్ని న్యూస్,ఒంగోలు:జిల్లాలో వారానికి ఒకసారి గ్రీవెన్స్ సెల్ జరుగుతుందనీ అందులో ఫిర్యాదులు చేయుటకు సమస్యలు చెప్పుకొనుటకు వచ్చే దివ్యాంగులకు అదనపు వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు డి ఆంజనేయులు నూతన కలెక్టర్ ను కలిసి విన్నవించారు.సమస్య చెప్పుకొనుటకు వచ్చే దివ్యాంగులు పదుల సంఖ్యలో ఉంటున్నారనీ, ఒకరు వీల్ చైర్ వాడుతున్నప్పుడు దాని కొరకు మరొకరు ఎదురుచూస్తూ ఉండడం వలన చాలా టైం పడుతుందనీ కావున ఆ ఒక్క రోజు మా కొరకు కనీసం మూడు నుండి ఐదు వీల్ చైర్లు అందుబాటులో పెడితే వచ్చిన వాళ్ళు వచ్చినట్లు వెళ్తుంటారని కోరారు. పై విషయం పరిగణలోకి తీసుకొని దివ్యాంగులకు గ్రీవెన్స్ లో ఇటువంటి సమస్య లేకుండా రావడానికి సహకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కచ్చితంగా ఐదు వీల్ చైర్లు అందేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# డయేరియా ఆపండి కార్యక్రమంపై అవగాహన



అగ్ని న్యూస్,మార్కాపురం: జులై 1 నుంచి  నెల వరకు రెండు నెలల పాటు దయేరియా ఆపండి  అవగాహన కార్యక్రమాలు రెండు నెలలపాటు నిర్వహించాలని డాక్టర్ జగదీష్ తెలిపారు.  అదేవిధంగా ఆశ కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరిగి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, దయేరియా మీద తల్లులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.మల విసర్జన తర్వాత చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలనీ,భోజనం చేసేటప్పుడు కాళ్లు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తినరాదని ఎక్కడైనా డయేరియా కేసులు నమోదైతే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని కోరారు.ప్రతి గ్రామంలోనూ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలకు నిర్వహించి గ్రామంలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో నీటి పరీక్షలు చేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సుభాని, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనుమతి లేని విత్తనాలు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

అగ్ని న్యూస్,పెద్దారవీడు:  మండలంలోని కుంట గ్రామం నందు గల ఎరువుల దుకాణం యందు డి డి ఏ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖి నిర్వహించారు. ఈ తనిఖీలో దుకాణం నందు ఉన్న రిజిస్టర్లు తనిఖీ చేసి పి సి లు లేనందున 73 వేల రూపాయల విలువగల విత్తనాల అమ్మకాలను నిలిపివేశారు.అనంతరం డీలర్లతో మాట్లాడుతూ అనుమతి లేని కంపెనీల విత్తనాలు గాని ఎరువులు గాని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా షాపులు యందు కొనుగోలు చేసిన ప్రతి ఒక్క రైతుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని  తెలియజేశారు.రైతులు కూడా  ఎరువుల దుకాణం యందు విత్తనాల దుకాణాల యందు కొనుగోలు చేసిన ప్రతి ఒక్క వస్తువుకు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని అలాంటప్పుడే నకిలీ విత్తనాలు ఏమైనా వచ్చినా కూడా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడానికి అనువుగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో డి డి ఏ ఒంగోలు  ఎస్ . రామ్మోహన్, పెద్దారవీడు మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయి, విత్తనాల దుకాణ డీలర్లు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లను నిషేదించండి - జూట్ సంచుల్ని వినియోగించండి

## - మానవత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు పిలుపు



అగ్ని న్యూస్, మార్కాపురం: పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లగేజీ  (జూట్ లేక క్లాత్)సంచులను స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు రీడింగ్ రూమ్ సొసైటి అధ్యక్షులు డాక్టర్ ఐ బాలసుబ్బారావు ల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి  రీడింగ్ రూమ్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురి కావడంతో పాటు పర్యావరణానికి పెను ప్రమాదం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.మనం వినియోగించిన ప్లాస్టిక్ కవర్లు వ్యర్థ పదార్థంగా భూమిపై వేయడం వల్ల ఆ ప్రదేశంలో మొక్కలు మొలకెత్తవని ఆందోళన వ్యక్తం చేశారు. మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ సేవా కార్యక్రమాలను ఒకవైపు కొనసాగిస్తూనే మరోవైపు పర్యావరణాన్ని పెంపొందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని సంస్థ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె ఇస్మాయిల్, ఎస్ వి కే నిలయం సొసైటీ ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, కోశాధికారి పి. మల్లికార్జున రావు,సభ్యులు గొంట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు ట్రైసైకిల్ పంపిణి చేసిన బోనేని వెంకటేశ్వర్లు



## - అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ టీం సభ్యుల సహకారంతో 9వ ట్రై సైకిల్ పంపిణీ

అగ్ని న్యూస్,కొమరోలు: మండలంలోని బాదినేనిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఒంటరి మహిళకు సానేబోయిన లక్ష్మమ్మ పుట్టుకతో పోలియో వ్యాధితో నడవలేని స్థితిలో ఉంది.అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ ఆద్వర్యంలో చేస్తున్నా సేవా కార్యక్రమాలను కొమరోలు మండలం మాజీ ఎంపీటీసీ ముత్తముల సంజీవరెడ్డి సోషల్ మీడియాలో ఈమె యొక్క పరిస్థితినీ చూసి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొనేని వేంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లారు. వీరికి వికలాంగుల సర్టిఫికేట్ 90 శాతం ఉన్నపటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకరాలు లేవు. గతంలో ఈమెకు ఫించన్ వచ్చేది వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక  ఫించన్ తొలగించారన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రార్ధించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని అమ్మ ఫౌండేషన్  సేవాసంస్థ టీం సభ్యుల సహకారంతో అలాగే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి ఒంటరి మహిళ సానేబోయిన లక్ష్మి పరిస్థితి తీసుకెళ్ళి వికలాంగుల ఫించన్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని గతంలో హామీ ఇవ్వటం జరిగిందనీ ఇచ్చిన మాట ప్రకారం గురువారం వికలాంగురాలు నివసించే గ్రామానికీ వెళ్లి బోనేని వేంకటేశ్వర్లు అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ టీం సభ్యుల సహకారంతో ట్రై సైకిల్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ టీం సభ్యుల అందరికీ బాధితురాలు , గ్రామస్తులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ సెక్రటరీ పందనబోయిన భూపాల్, సభ్యులు , గొడి ఓబుల్ రెడ్డి,బిజ్జలా తిరుమల రెడ్డి, ఎల్లారెడ్డి ,బాలిరెడ్డి,రాజారెడ్డి, పాండు, నాగేశ్వర రెడ్డి, లక్ష్మి రంగారెడ్డి, ఆంజనేయులు, దివ్యా హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు శరత్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే   only soft copy



## జర్నలిస్టులపై దాడులు చేసిన కేసుల్లో దోషులను శిక్షించాలి

**- డీజీపీకి ఏపీయూడబ్ల్యూజే బృందం వినతి**

**- సానుకూలంగా స్పందించిన డీజీపీ**

అగ్ని న్యూస్,అమరావతి:రాష్ట్రంలో గత ఐదేళ్లుగా జర్నలిస్టులపై నమోదైన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమల రావును కోరింది. అలాగే జర్నలిస్టుల పైన, పత్రికా కార్యాలయాల పైన జరిగిన దాడుల కేసుల్లో నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. గురువారం సాయంత్రం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ ల ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం  డీజీపీని తన ఛాంబర్ లో కలిసింది.  ఈ సందర్భంగా డీజీపీని శాలువా కప్పి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం అక్రమ కేసులు వ్యవహారానికి సంబంధించి వినతి పత్రం అందజేశారు. కర్నూలులో ఈనాడు కార్యాలయం పైన, అనంతపురం జిల్లాలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పైన, తిరుపతిలో జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్ల పైన దాడితో పాటు రాష్ట్రంలో అనేక చోట్ల జర్నలిస్టుల పైన దాడులు చేసిన వాటికి సంబంధించిన కేసుల్లో ఇంతవరకు ఎలాంటి పురోగతి లేకపోవడం చాలా బాధాకరమని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసుల్లో దోషులను వెంటనే అరెస్టు చేసి శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జర్నలిస్టుల పైన రాష్ట్రవ్యాప్తంగా అనేక అక్రమ కేసులు నమోదైన విషయాన్ని కూడా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. విజయనగరంలో నలుగురు జర్నలిస్టులపై సమాచార శాఖ అధికారుల తప్పుడు ఫిర్యాదు మేరకు సిఐడి అక్రమంగా కేసు నమోదు చేసిందని, ఈ కేసును వెంటనే ఎత్తివేయాలని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. సత్య సాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల, తిరుపతి, ప్రకాశం, కృష్ణ, పల్నాడు, మన్యం తదితర జిల్లాల్లో జర్నలిస్టులపై నమోదైన అక్రమ కేసుల విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ కేసులు అన్నిటిని అవసరమైతే పునర్విచారణ జరిపించి ఎత్తివేయాలని కోరారు. ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల బృందం చెప్పిన విషయాలను శ్రద్ధగా విన్న డీజీపీ రాష్ట్రవ్యాప్తంగా అనేక వర్గాల పైన కూడా తప్పుడు కేసులు నమోదైన విషయాలు తన దృష్టికి తీసుకువస్తున్నారని, జర్నలిస్టులపై నమోదైన కేసులను ప్రత్యేక చొరవ తీసుకొని తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డీజీపీని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్షులు చావా రవి, ఐజేయూ జాతీయ సభ్యులు షేక్ బాబు, విజయవాడ యూనిట్ నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి రంగా కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దామచర్ల



అగ్ని న్యూస్, ఒంగోలు: స్వర్గీయ వంగవీటి రంగా కు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నివాళి అర్పించారు.ఒంగోలు నగరంలోని 15వ డివిజన్ రాంనగర్ నందు వంగవీటి రంగా  జయంతి సందర్భంగా రంగా అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. అలాగే ఒంగోలు నగరంలోని రిమ్స్ నందు వంగవీటి రంగా జయంతి సందర్భంగా రంగా అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు.అనంతరం ఒంగోలు నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ నందు కొనిజెటి రోశయ్య జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొని వారికి నివాళులు అర్పించారు.




## వైకాపా మాజీ ఎమ్మెల్యే అరెస్టు



అగ్ని న్యూస్,కర్నూలు: వైకాపాకు చెందిన కోడుమూరు మాజీ ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ ను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు.తన ఇంట్లో పనిచేసే బాలికతో గతంలో ఆయన అసభ్యంగా ప్రవర్తించారు. దీనికి సంబంధించిన వీడియో కొద్దిరోజుల క్రితం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటనపై ఇటీవల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో గురువారం కర్నూలులోని నివాసంలో సుధాకర్ ఉండగా రెండో పట్టణ పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. అనంతరం వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత సుధాకర్ ను కోర్టులో ప్రవేశపెట్టే అవకాశముంది.



## పూరీ జగన్నాథ్ రథాలు సిద్ధం

ఒరిస్సా: ప్రపంచ ప్రఖ్యాత పూరీ జగన్నాథుడి రథయాత్రకు ఒడిశా ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఇప్పటికే మూడు రథాల నిర్మాణం చివరి దశకు చేరుకుంది.తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ యాత్ర ఈనెల 7న ప్రారంభమై 16 వరకు సాగనుంది.ఈ ఏడాది యాత్ర లాగే క్రతువు రెండు రోజుల పాటు జరగనున్న నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం జులై 7, 8 తేదీల్లో సెలవులు ప్రకటించింది.

## మల్లన్న హుండీ ఆదాయం రూ. 3.98 కోట్లు



అగ్ని న్యూస్,శ్రీశైలం:శ్రీశైల మహాక్షేత్రం లో  గురువారం శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల హుండీ లెక్కింపు చంద్రావతి కల్యాణ మండపం లో జరిగింది. ఈ లెక్కింపు లో  రూ. 3,98,34,583కోట్లను భక్తులు కానుకలుగా సమర్పించినట్లు దేవస్థానం ఈవో  డి. పెద్దిరాజు తెలిపారు.నగదు తో పాటు 148 గ్రాముల బంగారం, 6కేజీల 260 గ్రాముల వెండి, పలు విదేశీ కరెన్సీ ని భక్తులు కానుకలు గా సమర్పించారని ఈవో  తెలిపారు. ఈ మొత్తం ఆదాయం 28 రోజుల్లో వచ్చిందన్నారు.



# అయోధ్య రామమందిరం...

## బీజేపీ గురించి స్థానికులు చెప్పిన నిజాలు

(అగ్ని ప్రతినిధి, అయోధ్య)

అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం తర్వాత కూడా ఈ పవిత్రక్షేత్రం ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఓటమి పాలైందంటూ లోక్‌సభ 2024 ఎన్నికల అనంతరం వ్యాప్తి చేస్తున్న దుష్ప్రచారాన్ని అయోధ్య వాసులు తిప్పికొట్టారు. అయితే వాస్తవానికి 2014కి ముందు అయోధ్య నగరం ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గం బీజేపీకి కంచుకోట కాదు. అంతేకాదు అయోధ్య అసెంబ్లీ సెగ్మెంట్‌లో బీజేపీ ఆధిక్యంలోనే ఉంది. కానీ కులరాజకీయాలు, ముస్లింల ఏకీకరణ వల్ల మిగిలిన నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లు, ఫైజాబాద్ లోక్ సభ స్థానాన్ని బీజేపీ కోల్పోవడానికి దారి తీశాయి. ఈ విషయంపై అక్కడ ఉన్న స్థానికులు తీవ్ర ఆవేదనను సైతం వ్యక్తం చేస్తున్నారు. కానీ అయోధ్య రామమందిరం కట్టేటప్పుడు, ఈ పవిత్ర నగరాన్ని సుందరీకరించే సమయంలో ఒకప్పుడు అక్కడున్న స్థానికులు తమ ఆస్తులను కోల్పోయారనీ, వారికి సరైన పరిహారం ఇవ్వలేదని, అందుకే బీజేపీ ఓడిపోయిందని ప్రతిపక్షాలు వాదిస్తున్నాయి. కానీ ఇదంతా అబద్ధం. పవిత్ర అయోధ్యా నగరాన్ని సుందరీకరించే సమయంలో ప్రజల ఆస్తులు దెబ్బ తిన్నప్పుడు ప్రభుత్వం వారికి తగిన పరిహారం అందించిందని, అంతేకాక వారి ఆస్తిని పునరుద్ధరించిందని స్థానికులు తెలిపారు. అదే సమయంలో, జూన్ 4, 2024వ తేదీన లోక్‌సభ ఫలితాలు వెలువడిన తర్వాత కూడా భక్తుల సంఖ్య ఏ మాత్రం తగ్గలేదనడానికి ఇప్పటికీ వేలసంఖ్యలో భక్తులు హాజరవుతుండటమే నిదర్శనం అని వారన్నారు.ఇక తాజాగా అయోధ్యలోని రామ్‌లల్లా ఆలయ గర్భగుడిలో నీటి లీకేజీ అంటూ వార్తలు వెలువడగా... అలాంటిదేమీ లేదని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్రం పూర్తి వివరాలతో స్పష్టంచేయడంతో ప్రతిపక్షాల మరో నకిలీ కథనం బట్టబయలైంది. అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామ మందిరంలో పైకప్పు నుంచి నీరు లీకేజీ అవుతుందన్న వార్తల నేపథ్యంలో ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఆలయాన్ని పూర్తిగా పరిశీలించి ఈ ప్రకటన చేశారు. ఆలయ గర్భగుడిలో కరెంట్ తీగలను అమర్చడానికి ఏర్పాటు చేసిన పైపుల నుండి వర్షపు నీరు వచ్చిందని పేర్కొన్న కథనాలన్నీ అబద్ధమని స్పష్టం చేశారు. దీనిపై శ్రీరామ జన్మభూమి తీర్థసేవ ట్రస్ట్ ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. దేవాలయం, పార్క్ కాంప్లెక్స్‌లో వర్షపు నీటి పారుదల కోసం మంచి ఏర్పాట్లు చేయబడ్డాయని, ఆ పని ఇంకా పురోగతిలో ఉందని ఆ ప్రకటన తెలిపింది. ఆలయ కాంప్లెక్స్ మొత్తం వర్షపు నీటి నిర్వహణకు అనుగుణంగానిర్మితమైందని, అందువల్ల నీరు లీకేజీకి అవకాశమే లేదని ట్రస్ట్ స్పష్టం చేసింది. వర్షపు నీటిని నిలుపుకోవడానికి క్యాంపస్‌లో రీఛార్జ్ పిట్‌లను నిర్మిస్తున్నారని కూడా వివరించారు.అయోధ్య స్థానికుడు, రామ మందిరంలో స్వచ్ఛందంగా పనిచేస్తూ భక్తుల పాదరక్షల సంరక్షణ చేస్తున్న వికాస్ సోనీ మాట్లాడుతూ, దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య తగ్గిందంటూ సోషల్ మీడియాతో పాటు అనేక ఇతర ప్లాట్‌ఫామ్‌లలో తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయని చెప్పాడు. లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి అవధేష్ ప్రసాద్ చేతిలో బీజేపీ అభ్యర్థి లల్లూ సింగ్ 54,567 ఓట్ల తేడాతో ఓడినప్పటికీ, ప్రజలకు ప్రధాని నరేంద్రమోదీపై అపారమైన ప్రేమ, బీజేపీ పట్ల విశ్వాసం ఉన్నాయని అన్నారు. 2027లో అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడు ఈ విషయం తెలుస్తుందనన్నారు.రామమందిర నిర్మాణం తర్వాత ఏర్పడిన ఉపాధి అవకాశాలను సోనీ కొనియాడుతూ గతంలో ప్రజలు రోజుకు వెయ్యి రూపాయలు సంపాదిస్తే, ఇప్పుడుపెద్ద సంఖ్యలో పర్యాటకులు, యాత్రికులు రావడంతో ఆ మొత్తం మూడు నుండి ఐదు వేలకు పెరిగిందన్నారు. అంతేకాక స్థానికులకు పరిహారం విషయంలో వస్తున్న బూటకపు కథనాలపైనా మండిపడ్డారు. ప్రజలకు తగిన పరిహారం అందిందన్నారు. గతంలో షాపుల అద్దె చాలా తక్కువగా ఉండేదని, దుకాణదారులు రోజుకు వెయ్యి రూపాయల వరకు మాత్రమే సంపాదించేవారని అన్నారు. అయితే ఇప్పుడు ఆదాయం గణనీయంగా పెరిగిందని చెప్పారు.అక్కడే ఉండే మిఠాయి దుకాణం యజమాని అయిన అంగత్ తివారీ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. “పరిహారం మొత్తం గురించి స్థానిక దుకాణదారులలో కొంత అసంతృప్తి ఉన్నప్పటికీ, పర్యాటకులు వస్తూ వీరి ఆదాయం పెరుగుతున్న కొద్దీ కాలక్రమేణా ఇది తగ్గిపోతుంది” అన్నారు. మెడికల్ స్టోర్ యజమాని భరత్ కనోజియా మాట్లాడుతూ అయోధ్య స్థానికప్రజలకు పరిహారం ఇవ్వలేదని ప్రతిపక్షాలు చేస్తున్న వాదనలన్నీ తప్పుడు వాదనలేనని అన్నారు. ఆస్తులకు సంబంధించి చట్టబద్ధమైన హక్కు పత్రాలను కలిగి ఉన్న వ్యక్తులందరికీ ప్రభుత్వం నుండి తగిన పరిహారం అందిందని అన్నారు.అయోధ్య ధామ్ అభివృద్ధిలో భాగంగా వివిధ నిర్మాణ పనుల వల్ల నష్టపోయిన స్థానికులకు మొత్తం రూ.1,253.06 కోట్లు పరిహారంగా ఇచ్చామని అయోధ్య జిల్లా మేజిస్ట్రేట్ నితీష్ కుమార్ స్పష్టంగా తెలిపారు. అయోధ్యలో చేపట్టిన అభివృద్ధి పనులన్నీ గతంలో అక్కడున్న భవనాలు, భూములు, దుకాణాల యజమానులతో చర్చించిన తర్వాతే జరిగాయని చెప్పారు. బాధిత ప్రజలకు వారి దుకాణాల పరిమాణాన్ని బట్టి నష్టపరిహారం అందించారని, దుకాణాలు మారడం వల్ల వ్యాపారం దెబ్బతిన్న ఒక్కో దుకాణదారుకు లక్ష నుంచి 10 లక్షల రూపాయల వరకు చెల్లించినట్లు కుమార్ తెలిపారు.అయోధ్యలో రామమందిరాన్ని సందర్శిస్తున్న భక్తుల సంఖ్య తగ్గుముఖం పట్టిందా?.. అన్న ప్రశ్నకు అలాంటిదేమీ లేదని అయోధ్య ప్రజలు ఏకాభిప్రాయంగా చెప్పారు. విధుల్లో ఉన్న కొంతమంది భద్రతా అధికారులు మాట్లాడుతూ, రామ్ లల్లా దర్శనం కోసం ప్రతిరోజూ భక్తజన సముద్రం ఈ పవిత్ర క్షేత్రాన్ని సందర్శిస్తోందని చెప్పారు. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో ఫైజాబాద్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి లల్లూ సింగ్ ఓడిపోవడంతో భక్తుల సంఖ్య తగ్గినట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవమని అన్నారు. అయోధ్య నగరం ఉన్న ఫైజాబాద్ లోక్‌సభా స్థానానికి జరిగిన ఎన్నికల్లో బిజెపి ఓడిపోయినప్పటికీ, ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న సుందర స్వప్నం నెరవేరినందుకు, అద్భుతమైన రామమందిర నిర్మాణం జరిగినందుకు స్థానికుల ఆనందానికి అవధులు లేవు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)